ప్రత్యేక ప్రణాళికతో సరిహద్దు గ్రామాల అభివృద్ధి

● వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్


స్థానికులతో కలిసి ప్రచారం చేస్తున్న భరత్

కుప్పం రూరల్: తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దులుగా ఉన్న కుప్పం నియోజక వర్గ గ్రామాలను ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేయనున్నట్లు వై ఎస్సార్ సీపీ కుప్పం అభ్యర్థి భరత్ అన్నారు. బుధవారం తమిళనాడు సరిహద్దు గ్రామమైన దేవ రాజపురంలో ఇంటింటా ఆయన ప్రచారం చేశారు. తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ, మండల కేంద్రానికి దూరంగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు హద్దులుగా ఉన్న గ్రామాలను చంద్రబాబునాయుడు తన పాలనలో అభివృద్ధి చేసిన పాపానపోలేదని విమర్శించారు. 2019లో జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే సచివాలయాల వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల ముంగిటకే సేవలు అందుబాటులోకి తెచ్చిందన్నారు. అలాగే, గిడ్డేగానిపెంటలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు వైఎస్సార్ సీపీ జెండాలు చేతబూని ప్రచారం చేశాయి.

గణేష్‌పురంలో..

మరో అటవీ గ్రామమైన గణేష్‌పురంలో స్థానిక సర్పంచ్ సైదా, స్థానికుడు నాసీర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పొలాల వద్ద, గ్రామానికి దూరంగా ఉన్న ఇళ్ల వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కరపత్ర ప్రచారం చేశారు. యువకులు జెండాలు పట్టి వైఎస్సార్ సీపీ ఎన్నికల పాటలకు నృత్యాలు చేస్తూ ప్రచారం చేశారు.

గరిగచీనేపల్లెలో..

గరిగచీనేపల్లెలో సర్పంచ్ పూమలర్, నాయకులు అన్నాదొరై, రవి, చిన్నదొరై, చెంద్రాయన్, ముత్తు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ఇంటింటికీ వెళ్లి భరత్, రెడ్డెప్పలను ఎమ్మెల్యే, ఎంపీగా గెలిపించాలని కోరారు.

శాంతిపురం: మండలంలోని కడపల్లె పంచాయతీ బీఎం గొల్లపల్లెలో జిల్లా వైఎస్సార్ సీపీ బీసీ నాయకుడు భూపేష్ గోపీనాథ్, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి ఇంటింటా ప్రచారం చేశారు. 64 పెద్దూరులో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, సొన్నేగానిపల్లె, కూతేగానిపల్లెలో జెడ్పీటీసీ శ్రీనివాసులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణమూర్తి, మఠం పంచాయతీలోని కేపీ మిట్టలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కరపత్ర ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా భరత్, ఎంపీగా రెడ్డెప్పలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


గిడ్డేగానిపెంటలో ప్రచారంలో యువకుల కేరింతలు


గణేష్‌పురంలో కరపత్రాలు ఇస్తున్న నాయకులు


గరిగచీనేపల్లె నేతల ప్రచారం

సంక్షేమ సారథికే మళ్లీ పట్టం కడుదాం


పాతపేటలో ప్రచారం చేస్తున్న లక్ష్మీపార్వతి, దుర్గ, భరత్

కుప్పం: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు మరోసారి పట్టం కట్టాలని రాష్ట్ర తెలుగు అకాడమి చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి కోరారు. బుధవారం పట్టణంలోని విజయలక్ష్మి రోడ్డు, మునుస్వామి పురం, బీసీ కాలనీలో ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్లలో నవరత్నాల పథకాలతో అర్హత కలిగిన ప్రతి కుటుంబాన్నీ ఆదుకున్నారని స్పష్టం చేశారు. మళ్లీ సంక్షేమ పాలన వస్తే ప్రజలు ఆర్థికంగా మరింత ముందుకు వెళ్తారన్నారు. కుప్పంలో 35 ఏళ్ల ఒకే మనిషి పాలనలో ప్రజలు మోసపోతున్నారని చంద్రబాబునాయుడుపై విమర్శలు ఎక్కుపెట్టారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కు కుప్పం నియోజకవర్గ ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి, గెలిపించి, చరిత్ర సృష్టించాలని విజ్ఞప్తి చేశారు. భరత్ అందరికీ అందుబాటులో ఉంటూ కుప్పం అభివృద్ధికి పాటు పడతారన్నారు. చంద్రమౌళి కుటుంబం రెండు పర్యాయాలు కుప్పంలో పోటీచేసి ఓడిపోయిందని, మూడవసారి అదే కుటుంబం ఎన్నికల బరిలో ఉందన్నారు. కుప్పం ప్రజలు అండగా నిలవాలని కోరారు. భరత్ మాట్లాడుతూ, కుప్పం ప్రజలకు అండగా నిలబడాలని తన తండ్రి కోరిక మేరకు కుప్పంలోనే నివసిస్తూ ప్రజలతో మమేకమయ్యాయని, ఎమ్మెల్సీగా ఎన్నో సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి పనులు చేశానన్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని తనను ఎన్నికల్లో బలపరచాలని ప్రజలను కోరారు. రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, స్థానిక కౌన్సిలర్ సయ్యద్ ఆలీ, రాజ్‌కుమార్, స్థానిక నాయకులు నళినీ కుమార్ పాల్గొన్నారు.


ప్రచారానికి వచ్చిన జనం నిండిన కుప్పం వీధులు

హోరెత్తిన ప్రచారాలు

కుప్పంలో ప్రచారాలు బుధవారం నుంచి హోరెత్తాయి. పాతపేటలో లక్ష్మీపార్వతి, భరత్ సతీమణి దుర్గ ఇంటింటా తిరిగి వైఎస్సార్ సీపీ గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒకచోట దుస్తులు ఇస్త్రీ దుకాణంలో భరత్ సరదాగా ఇస్త్రీ చేసి, వైఎస్సార్ సీపీని గెలిపించాలని అక్కడి ప్రజలను కోరారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం

పలమనేరు: పట్టణంలో ఈనెల 4న శనివారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్నికల ప్రచారసభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని రూరల్ మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాలాజీనాయుడు కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలమనేరు సీఎం వస్తున్నారని, దీనిని విజయవంతం చేసేందుకు పంచాయతీల వారీగా సమాయత్తం కావాలని కోరారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పలమనేరులో వెంకటేగౌడను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని తెలిపారు. సమావేశంలో నాయకులు విశ్వనాథరెడ్డి, రంగన్న, చెంగారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు..

● మొగలిఘాట్‌లో నీటి తొట్టెలు ఏర్పాటు


నీళ్ల తొట్టెలవద్ద నిర్వాహకులు

పలమనేరు: వేసవి కారణంగా నీటి కోసం అలమటిస్తున్న వన్యప్రాణులకు స్థానిక పలమనేరు పరిరక్షణ సమితి నిర్వాహకులు బుధవారం పట్టణ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి మొగిలి వరకేఊ చెట్ల కింద తొట్టెలను ఏర్పాటు చేశారు. అందులో నీటిని పోసిపెట్టారు. దీంతోపాటు వన్యప్రాణులకు ఆహారంగా దోసకాయలు, క్యారెట్లు, పండ్లను అక్కడ ఉంచారు. పట్టణానికి చెందిన సంఘసేవకులు జిలానీ రోజూ ట్యాంకర్‌తో ఈ తొట్టెలలో నీటిని నింపనున్నట్లు తెలిపారు. వేసవిలో వన్యప్రాణుల సంరక్షణకు ఇలా చేస్తున్నట్లు చెప్పారు. సమితి నేతలు సుబ్రమణ్యం పిళ్లై, సీతారామయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మీకు మంచి జరిగి ఉంటేనే ఓటువేయండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ శ్రీనివాసులు అభ్యర్థన


బైరెడ్డిపల్లె: శెట్టిపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

బైరెడ్డిపల్లె: జగనన్న ప్రభుత్వంలో మీ ఇంటిలో మంచి జరిగి ఉంటేనే మరోసారి ఓట్లు వేసి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు కోరారు. మండలంలోని లక్కనపల్లె సచివాలయ పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ, ప్రతి పక్ష నేతలు విమర్శించే ముందు అభివృద్ధి చూసి మాట్లాడాలని హితవు పలికారు. సచివాలయ వ్యవస్థతో ప్రజల ముంగిటకే జగనన్న పాలన తెచ్చారన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ అంటూ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. జగనన్న పథకాలు ఇస్తుంటే మన రాష్ట్రం అప్పులో కూరుపోయిందని, మన రాష్ట్రం మరో శ్రీలంకలా అవుతుందని అవాకులు చవాకులు పేలిన ఆయన ప్రకటించిన మేనిఫెస్టోలోని పథకాలకు నిధులు ఏ రూపంలో తెస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్కనపల్లె సచివాలయ టీడీపీ వార్డు మెంబరు జయప్ప వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రచారంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు క్రిష్టారెడ్డి, వెంకటేష్, బాలక్రిష్ణగౌడు, నారాయణరెడ్డి, రమణారెడ్డి, రాజప్ప, రవి కుమార్, ఎంపీటీసీలు ధనలక్ష్మి, నాగరాజు, వినాయకం, సుజాత, వైఎస్సార్‌సీపీ నేతలు తబ్రాజ్, పైజుల్లా, షాకీర్, రఘురామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజేంద్ర, ఖాదర్‌బాషా, మహబూబ్‌ఖాన్, శంకర్ రెడ్డి, జయకుమార్, అమరనాథ్, కిశోర్ పాల్గొన్నారు.




పలమనేరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, వైఎస్సార్‌సీపీలో చేరిన కొత్త ఓటర్లు

బాబు హామీలను నమ్మితే నెత్తిన గుండు వేసుకున్నట్టే!

పలమనేరు: ఈనెల 13న జరిగే ఎన్నికలు కేవలం జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబు మధ్య కాదని పేద ప్రజలు, చంద్రబాబు మోసాలకు మధ్య జరిగేవని ప్రజలు గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం ఆయన మండలంలోని కొలమాసనపల్లెలో ర్యాలీ నిర్వహించారు. ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. పేదలకు మంచి భవిష్యత్తు కావాలంటే మళ్లీ జగనన్న అమలు చేసిన పథకాలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు గుప్పించిన హామీలు ఆచరణ సాధ్యం కావన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్, తెలంగాణాలో కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ మేఫెస్టోలను కాపీ కొట్టి వాటిన్నన్నింటినీ కలిపి జనాన్ని ఏమార్చేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. చంద్రబాబు మాటలు నమ్మి టీడీపీకి ఓటేస్తే మననెత్తిన మనం బండరాయి వేసుకున్నట్టేనన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా రెడ్డెప్పకు ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. పంచాయతీకి చెందిన పలువురు కొత్తగా ఓటు వచ్చిన యువకులు జగనన్న పాలన మెచ్చి ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రచారంలో సూపర్‌బజార్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, కొలమాసనపల్లె పంచాయతీ ప్రజాప్రతినిధులు, మాజీలు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, బూత్‌కమిటీ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి


ఎన్నికల ప్రచారంలో పావనీగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పార్టీ నాయకులు

ఎన్నికల ప్రచారంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే సతీమణి పావనీగౌడ

వి.కోట: ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని, ప్రజలు మెచ్చే పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ కోరారు. బుధవారం స్థానిక బంగ్లాచేను, మసీదు వీధి, ముదిమడుగు గ్రామంలో జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా వెంకటేగౌడను, ఎంపీగా రెడ్డెప్పను మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకోవడంతో ఆచరణ సాధ్యం హామీలతో ప్రజలను మరోసారి వంచించేందుకు వస్తున్నారని, ఆయనకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని జెడ్పీ చైర్మన్ పిలుపునిచ్చారు. వి.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ పీఎస్ లక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్‌పి గౌస్, వైస్ ఎంపీపీ తమీమ్, ఎంపీటీసీ చలపతి, పీఎస్ హరి, మూర్తి, శశికళ, కుమార్‌రాజా, సరస్వతి, ఆంజనేయులు, శీనప్ప,లతీఫ్, క్రిష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.


గంగవరం : సాయినగర్‌లో..

గంగవరంలో..

గంగవరం: సాయినగర్‌లో పార్టీ మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పార్వతి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, గిరి రాజారెడ్డి, పార్థు, ఎంపీటీసీ లేఖ్య, రెడ్డి, ఆనంద, మంజునాథ్, తదితరులు ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

బాబు హామీలను నమ్మొద్దు


బేరుపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పలమనేరు: ఎలాగైనా సరే అధికారంలోకి రావాలని కూటమితో జతకట్టి చంద్రబాబు మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను ఎవరూ నమ్మరాదని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాలాజీనాయుడు కోరారు. ప్రజలను మరోసారి బురిడీ కొట్టించేందుకు ఆయన ఆచరణ సాధ్యం కాని హామీలను మళ్లీ ఇచ్చారనేది గుర్తెరగాలన్నారు. బుధవారం మండలంలోని టి.వడ్డూరు, బేరుపల్లెలో ఆయన మండల నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వెంకటేగౌడ, రెడ్డెప్పలను గెలిపించాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో నాయకులు విశ్వనాథ రెడ్డి, రంగనాథం, చెంగారెడ్డి, సర్పంచ్ మునస్వామి, గోవిందురెడ్డి, మాధవరెడ్డి, ఆది, గణేష్, కుమార్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు


కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న గిరిధర్ గుప్త

పలమనేరు: పట్టణంలో 138వ మే డే వేడుకలను బుధవారం వామపక్షాల నాయకులు, వివిధ సంఘాల కార్మికులు, అంగన్‌వాడీ వర్కర్లు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేశారు. సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, అంగన్‌వాడీల సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా తదితర సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ప్రపంచంలోనే కార్మికశక్తికి మించిన శక్తి మరొక్కటి లేదని పలువురు తమ ప్రసంగాల్లో తెలిపారు. కార్యక్రమాల్లో గిరి, అంగన్‌వాడీ నాయకురాలు వీఆర్ జ్యోతి, భువనేశ్వరి, మోహన్, యోగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పత్తికొండ పెద్దపులి గంగమ్మ జాతర


అమ్మవారికి మొక్కుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: మండలంలోని పత్తికొండలో పెద్దపులి గంగమ్మ జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి డప్పులు, బాణ సంచా మోత నడుమ అమ్మవారి శిరస్సును గ్రామ వీధుల్లో ఊరేగించి కొలువుదీర్చారు. బుధవారం వేకువజామున జాతర కోలాహలం మొదలైంది. అమ్మవారి నిజరూప దర్శనార్థం భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. జాతరకు సరిహద్దు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు వచ్చి మొక్కులు చెల్లించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామస్తు ఆయన్ను సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, సిద్దప్ప, పంచాయతీ సర్పంచ్ రవినాయుడు, ఎంపీటీసీ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్బీకేలకు వేరుశనగ విత్తన కాయలు



కల్లూరు ఆర్బీకేకు చేరిన విత్తన కాయలు

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని అన్ని ఆర్బీకేలకు ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాధార పంటగా సాగు చేయడానికి వేరుశనగ విత్తన కాయలు వచ్చాయని మండల వ్యవసాయశాఖాధికారి శ్రీనివాసులు తెలిపారు. ప్రస్తుతం కె–6 రకం 705 క్వింటాళ్లు వచ్చాయని, ఇంకా 375 క్వింటాళ్లు రావాల్సి ఉందన్నారు. పాస్‌బుక్ ఉన్న రైతులకు 40 శాతం సబ్సిడీతో ప్రభుత్వ అనుమతి రాగానే పంపిణీ చేస్తామని తెలిపారు.

కేంద్ర బలగాల కవాతు



నాంపల్లెలో కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు

ఐరాల: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కేంద్ర బలగాలు, పోలీసులతో కలిసి బుధవారం మండలంలోని పి.ఎర్రేపల్లె, నాంపల్లెలో కవాతు నిర్వహించినట్లు ఎస్‌ఐ రమేష్ బాబు తెలిపారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం నింపడానికి, ఎన్నికల ప్రక్రియలో అసాంఘిక కార్యకలపాల నివారణపై ముందస్తు హెచ్చరికలు జారీచేయడానికి కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

ఉద్యమాలతోనే కార్మిక హక్కుల సాధన



సీఐటీయూ జెండా ఆవిష్కరణ

బంగారుపాళెం: ఉద్యమాలతోనే కార్మిక హక్కుల సాధన సాధ్యమని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురళి అన్నారు. తగ్గువారిపల్లెలో బుధవారం పారిశుధ్య కార్మికుల మండల అధ్యక్షుడు పొన్మణి ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు దేవరాజులు, పారిశుధ్య కార్మికులు సుబ్రమణ్యం, బాలాజీ, కన్నయ్య, పౌన్‌రాజ్, అల్లాబాషా, బాబు, చిట్టెమ్మ, మొగిలమ్మ, ప్రభాకర్ పాల్గొన్నారు.

‘మోడల్’కు 98 మంది అర్హత


తనుశ్రీ


విద్య


ప్రియ


చందు


కావ్య


దీక్షిత

రొంపిచెర్ల: మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి 98 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ సరళ బుధవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో 7వ తరగతి ప్రవేశానికి 102 మంది విద్యార్థులు హాజరయ్యారని, అందులో 98 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో పి.తనుశ్రీ 100కు 83 మార్కులు (దద్దాలవారిపల్లె ఎంపీపీఎస్) సాధించారు. అలాగే వి.విద్య 81(పెద్దమాదిగపల్లె ఎంపీపీఎస్), వి.ప్రియ 81 (ముంగరవారిపల్లె ఎంపీపీఎస్), ఎస్.చందు 76 (బుసిరెడ్డిగారిపల్లె ఎంపీపీఎస్), పి.కావ్య 76, (వంకిరెడ్డిగారిపల్లె ఎంపీపీఎస్), పి.దీక్షిత 76 (పూతలపట్టు ఎంపీపీఎస్) మార్కులు సాధించారని తెలిపారు. 98 మంది విద్యార్థులలో 80 మందిని మాత్రమే స్కూల్‌లో చేర్చుకుంటామని ప్రిన్సిపల్ తెలిపారు.

ఇంటి వద్దకే వైద్యం



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

ఐరాల: ఇంటి వద్దనే మెరుగైన వైద్యసేవలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. గోవిందరెడ్డిపల్లెలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో వైద్యాధికారి 80 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఓటేసి గెలిపించండి

• మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మంత్రి పెద్దిరెడ్డికి నీరాజనాలు పడుతున్న మహిళలు

పుంగనూరు: ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ రాజంపేట అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం పట్టణంలోని సాయిబాబాగుడివీధి, ఏవి.రావువీధి, కోనేటిపాళెం, తాటిమాకులపాళెం, పీఎల్ఆర్ బైపాస్‌రోడ్డు, షిరిడీసాయినగర్, దోబీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి మహిళలు నీరాజనాలు పలికారు. మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఆయన కరపత్రాలు పంపిణీ చేసి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని మమ్మల్ని ఆశీర్వదించాలన్నారు. ఎన్నికలలో ఓట్ల కోసం మాయ మాటలతో వచ్చే కూటమి పార్టీ అభ్యర్థులకు తగిన గుణపాఠం నేర్పాలన్నారు. కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజలలో సోదరభావం నశించి, మతవిద్వేషాలు చెలరేగిపోతాయని మండిపడ్డారు. రెండవ సారి ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరు ప్రచారకర్తలుగా ఉద్యమించి కృషిచేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర, రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, కోఆప్షన్ మెంబర్ తుంగా మంజునాథ్, ఆయా వార్డు కౌన్సిలర్లు, అభిమానులు పాల్గొన్నారు.

అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు

ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల షిరిడీ సాయిబాబా ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ప్రచారాన్ని తాటిమాకులపాళెం, కోనేటిపాళెం, షిరిడీసాయినగర్, హైస్కూల్‌వీధి ప్రాంతాలలో నిర్వహించారు. మంత్రి ప్రచారం విభిన్నరీతిలో సాగింది. ప్రతిచోట ఆత్మీయ పలకరింపులతో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించడం పలువురిని ఆకట్టుకుంది. పట్టణంలోని ఏవీ రావువీధిలో వృద్ధ దంపతులు ఇంట్లో నుంచి మంత్రిని ఆప్యాయంగా పలకరించి మాఓట్లు మీకే వేస్తాం అనడంతో మంత్రి చిరునవ్వుతో కరపత్రాలు అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు. హైస్కూల్ వీధిలో పండ్ల వ్యాపారి మహబూబ్‌బాషాకు కరపత్రం ఇచ్చి మంత్రి ఓట్లు వేయమని అభ్యర్థించారు. అలాగే ఫంక్షన్‌లో అల్పాహారం తింటున్న వారి వద్దకు వెళ్లి అభివాదం చేసి ప్రచారం చేశారు. అలాగే టెంకాయల వ్యాపారి నాగమణిని ఓట్లు వేయమని కోరగా అన్నా..మీకే ఓట్లు వేస్తామంటూ ఆమె కొబ్బరిబోండాం కొట్టి తాగమని మంత్రికి అందజేసింది. సంచుల వ్యాపారి రెడ్డెప్పను మంత్రి పలకరించారు. అన్నా నాకు పెన్షన్ ఇవ్వలేదు... నాకు జీవనం కష్టం అనడంతో మంత్రి అతనికి ఆర్థిక సాయం అందించారు. అలాగే ఇంటి ముందు కూర్చున్న వృద్ధురాలికి అభివాదం చేసి ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ విధంగా ప్రచారాన్ని విభిన్న రీతిలో నిర్వహించి, పలువురిని ఆకట్టుకున్నారు.







టెంకాయల వ్యాపారికి కరపత్రం ఇస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, వృద్ధురాలికి అభివాదం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, మహబూబ్‌బాషాకు కరపత్రం ఇస్తున్న మంత్రి

నేను స్థానికుడినే.. ఆశీర్వదించండి



కరపత్రం ఇస్తున్న సునీల్‌కుమార్

• పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

పూతలపట్టు: ‘నేను స్థానికుడినే..నన్ను ఆశీర్వదించండి’ అని ఓటర్లను ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అభ్యర్థించారు. బుధవారం మండలంలోని చిటిపిరాళ్ల, తలపులపల్లి, బండపల్లి, ఆకనంబట్టు పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజలు కోలాటం, మేళతాళాల మధ్య గజమాలలతో స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం ప్రతి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ఓటర్లతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభంజాన్ని తట్టుకోలేక కూటమి పార్టీలు పింఛన్లపై రాజకీయం చేస్తున్నాయని, మరోసారి జగనన్న ప్రభుత్వం రాగానే ప్రతి ఇంటికీ పింఛన్లు అందిస్తామని వారు పేర్కొన్నారు. బూటకపు హామీలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్న చంద్రబాబుని నమ్మొద్దని హెచ్చరించారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తారని, చేసేవి మాత్రమే జగనన్న మేనిఫెస్టోలో పొందుపరుస్తారని పేర్కొన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను, ఎమ్మెల్యే అభ్యర్థిగాను తనను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, మండల బీసీ అధ్యక్షుడు చంద్ర, సింగల్ విండో అధ్యక్షుడు దొరస్వామిరెడ్డి, నేతలు జగదీశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, అమర్‌నాథరెడ్డి, మణి, మాసిలామణి, త్యాగరాజులు, యతీష్, గోవిందరాజులు, బాలాజీ, షణ్ముగం, నందయ్య, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్, మండల యువత అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.



దివ్యాంగుడితో మాట్లాడుతున్న సునీల్‌కుమార్



సునీల్‌ను గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్తులు

నేడు ఐరాల మండలంలో ప్రచారం

ఐరాల: మండల కేంద్రంలోని జెండామాను, పాతపాళ్యం, మొరంపల్లె గ్రామాల్లో గురువారం సాయంత్రం 4 గంటలకు పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

సోమలలో ద్వారకనాథరెడ్డి ప్రచారం



సోమలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

పుంగనూరు: సోమల మండలం అన్నెమ్మగారిపల్లె, పెద్ద ఉప్పరపల్లె పంచాయతీలలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత దుర్గంకొండల్లో వెలసిన గార్గేయ మునీశ్వర స్వామిని దర్శించుకున్నారు. పెద్ద ఉప్పరపల్లె మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సోమల హరిజనవాడలో అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్త రంగమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. గంగాధరం, నాగభూషణంరెడ్డి, అమానమోహన్, గణపతి, నాగేశ్వరరావు, ప్రభాకర, బెంగళూరు సాంబయ్య, సర్వేశ్వరి, రమణారెడ్డి, రజియా, జిలాని, మస్తాన్‌వలి, షేక్‌బాషా, షావలి పాల్గొన్నారు.

ముగిసిన నడివీధి గంగమ్మ జాతర



ప్రత్యేక పూజలందుకున్న నడివీధి గంగమ్మ

చౌడేపల్లె: మండల కేంద్రంలో వెలసిన నడివీధి గంగమ్మ జాతర బుధవారంతో కోలాహలంగా ముగిసింది. వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖశాంతులతో చల్లగా ఉండాలంటూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి కనులపండువగా అమ్మవారికి మడివిలిరాజుతో కమనీయంగా కల్యాణం జరిగింది. బుధవారం తెల్లవారుజాము వరకు స్థానిక పురవీధుల్లో గంగమ్మను ఊరేగించి నడివీధిలో అమ్మవారిని నెలకొల్పి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. బుధవారం రాత్రి అమ్మవారికి కథను ఆలపించి అనంతరం నిమజ్జనం చేశారు.

ఏ ప్రాణమూ పోరాదన్నదే జగనన్న ఆశయం



విలేకరులతో మాట్లాడుతున్న వడిత్య శంకర్‌నాయక్

పుంగనూరు: పేదరికంలో ఉన్న ప్రజలు అనారోగ్యం బారిన పడితే ఏ ప్రాణం పోకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని గిరిజన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్య శంకర్‌నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని గిరిజన తాండాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొసిరెడ్డి లలితమ్మ, మల్లారపు మధులతో కలిసి సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఇంత పటిష్టంగా మేనిఫెస్టో హామీలను నేరవేర్చలేదన్నారు. జగనన్నను రెండవ సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ గిరిజన తాండాలలో ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఎస్టీ సంఘ నాయకులు ప్రభాకర్ నాయక్, దళిత సంఘ నాయకుడు చెన్నరాయుడు, మల్లికార్జున, హనుమంతునాయక్, రాజునాయక్, నాగేంద్ర పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



బంగారుపాళెం: పాలమాకులపల్లెలో ప్రచారం

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. మొగిలివారిపల్లె పంచాయతీ పరిధిలో ప్రచారం చేశారు. రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ శ్యామల, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అమరనాథ్, రైతు విభాగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డెప్ప, మండల ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజ, దొరస్వామి, నేతలు రఘుపతిరాజు, షాకీర్, ఖాదర్ భాషా, దామోదరం పాలాక్షిరెడ్డి, జగదీష్, శైలేష్, ముబారక్, ఉమాశంకర్, పవన్ పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి ఫిరోజ్‌అహ్మద్, మండల మైనారిటీ అధ్యక్షుడు హితాయత్, నేతలు ఎర్రేపల్లె ఉమ్మర్, సహేల్, బలిజపల్లె దిలీప్, అల్తాఫ్, సేటు, చాన్, సునీల్, రాజా ముస్లింలు కుటుంబాలను కలిసి ఓటర్లను అభ్యర్థించారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: మండలంలోని పుణ్యసముద్రం, మారేడుపల్లె పంచాయతీల్లోని గ్రామాల్లో పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు మద్దతుగా పార్టీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి గెలిపించాలని కరపత్రాలు పంచారు. మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, ఎంపీటీసీ డేవిడ్, సర్పంచ్ కె.జయసుధ, నేతలు గాంధీబాబు, వరప్రసాద్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కుమార్, రమణారెడ్డి, కిషోర్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, పార్థసారథిరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, పరమేశ్వరరెడ్డి, మధుకుమార్, మాధవనాయుడు, రవిరెడ్డి, విక్కీరెడ్డి, శరత్‌రెడ్డి, రాజేంద్ర, సాయిరెడ్డి, స్వరూప్‌రెడ్డి, మధు, తేజారెడ్డి, జగన్నాథరెడ్డి, వేణుగోపాల్, మురళిరెడ్డి, రంజిత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సదాశివరెడ్డి, అనిల్, పాలాక్షిరెడ్డి, రెడ్డెప్ప, నిరంజన్‌రెడ్డి, నాని, రాజేంద్ర, బాబు, మురుగన్, మునీంద్ర, నితిన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



బంగారుపాళెం: నలగాంపల్లెలో ముస్లింల ప్రచారం



పుణ్యసముద్రంలో ప్రచారం చేస్తున్న నేతలు,



సంతపల్లెలో ఎంపీపీ

పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిని ఆశీర్వదించండి



మంగళంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న పోకల అశోక్‌కుమార్

రొంపిచెర్ల: రానున్న ఎన్నికలలో పుంగనూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆపార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. బుధవారం బోడిపాటివారిపల్లె గ్రామపంచాయతీలో ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. బొమ్మయ్యగారిపల్లె, పెద్దమల్లెల గ్రామ పంచాయతీలో కూడా నేతలు ప్రచారం చేశారు. ప్రచారంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నూలు రెడ్డెప్ప, సర్పంచ్ ప్రసాద్‌నాయుడు, భాస్కర్‌రెడ్డి, రవీంద్ర, వెంకటరత్నం, ప్రకాష్‌రెడ్డి, పరంధామనాయుడు, ఉమాపతినాయుడు, కోటా వెంకటరమణ, సైఫుల్లాఖాన్ పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): వైఎస్సార్‌సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ మురళీధర్ మంగళంపేటలో బుధవారం నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నేతలు మురళీమోహన్‌రెడ్డి, మండల కన్వీనర్‌నాథమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, రెడ్డీశ్వరరెడ్డి, హేమసుందరరెడ్డి, నాగరాజ ప్రసాద్, రాణెమ్మ, ఆనంద, భాస్కరరెడ్డి, మధు, విజయభాస్కరరెడ్డి, సైపుల్లా, శ్రీనివాసులురెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.



రొంపిచెర్ల: బొమ్మయ్యగారిపల్లెలో నేతల ప్రచారం,



బోడిపాటివారిపల్లెలో..

వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు..

• మొగిలి ఘాట్‌లో నీటి తొట్టెల ఏర్పాటు



నీళ్ల తొట్టెల వద్ద నిర్వాహకులు

పలమనేరు: వేసవి కారణంగా నీటి కోసం అలమటిస్తున్న వన్యప్రాణులకు స్థానిక పలమనేరు పరిరక్షణ సమితి నిర్వాహకులు బుధవారం పట్టణ సమీపంలోని ఆంజినేయ స్వామి ఆలయం నుంచి మొగిలి వరకు చెట్ల కింద తొట్టెలను ఏర్పాటు చేశారు. అందులో నీటిని పోసిపెట్టారు. దీంతోపాటు వన్యప్రాణులకు ఆహారంగా దోసకాయలు, క్యారెట్లు, పండ్లను అక్కడ ఉంచారు. పట్టణానికి చెందిన సంఘసేవకులు జిలానీ రోజా ట్యాంకర్‌తో ఈ తొట్టెలలో నీటిని నింపనున్నట్టు తెలిపారు. వేసవిలో వన్యప్రాణుల సంరక్షణకు ఇలా చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సమితి నేతలు సుబ్రమణ్యం పిళ్లై, సీతారామయ్య, నరసింహులు పాల్గొన్నారు.